## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సిఐ వెంకటయ్య,ఎస్ఐలు

**కీసర,మే1,ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సిఐ వెంకటయ్య అన్నారు.బుధవారం దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాల నీలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో సమస్యాత్మకమైన ప్రాంతాలలో ఒకటైన రాజీవ్‌గృహకల్ప కాలనీలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించ డం జరిగిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని,ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా ఉండాలని కోరారు. ఎస్ఐలు రాజశేఖర్‌గౌడ్,మధు,వెంకటేష్,నాగరాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

**కొడంగల్,మే 1ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాలించాలని జిల్లా అదనపు కలెక్టర్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ అధికారులు అందరూ పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల విధుల్లో నిర్లక్ష్య ధోరణిలో ఎవరైనా ప్రవర్తిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల తహశీల్దార్‌లు,డిప్యూటీ తహశీల్దార్ సురేష్,ఎంఈఓ రాంరెడ్డిలతో పాటు పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి పద్మ

## బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు

### డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ

**వికారాబాద్,మే 1, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు జరిపిన, ప్రోత్సహించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం , చైల్డ్ లైన్ సంయుక్తంగా బాల్య వివాహాలపై తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అక్షయ తృతీయ సందర్భంగా ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే ముందస్తుగా అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు, పూజారులు, ఖాజీలు, పాస్టర్లు, పెళ్లి జరిగే ఫంక్షన్ హాల్ యజమానులు జిల్లాలోని డిసిపియు అధికారులకు, చైల్డ్ లైన్ సిబ్బందికి సమాచారం అందించాలని ఆమె తెలిపారు. ఒకవేళ బాల్యవివాహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఐసిడిఎస్, మిషన్ వాసల్య సిబ్బంది బాల్య వివాహాల నిర్మూలనకై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో , తండాల్లో జరిగే బాల్య వివాహాలు అరికట్టడానికి బాల్య వివాహ నిరోధక అధికారులకు, రెవె న్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖ అధికారుల, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీకాంత్, ఆంజనేయులు, చైల్డ్ లైన్ ప్రతినిది రాజునాయక్, హబ్బు కోఆర్డినేటర్ బలరాంనాయక్, సఖి ప్రతినిధి యశోద తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్మీడియట్ సప్లీమెంటరీ పరీక్ష ఫీజుల చెల్లింపు

**వికారాబాద్,మే 01, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ సప్లీమెంటరీ పరీక్షలు వ్రాసే విద్యార్థులు గురువారం లోగా పరీక్ష ఫీజు సంబంధిత కళాశాలలో చెల్లించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు, సబ్జెక్టు ఇంప్రూవ్‌మెంట్ వ్రాసే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు అప్లై చేసుకునే విద్యార్థులు గురువారం లోగా ఆన్లైన్‌లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కార్మికుల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


నాట్కో పరిశ్రమ వద్ద మేడు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెలే తదితరులు

**నందిగామ, మే 1, ప్రభాతవార్త :** కార్మికుల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలం మేకగూడ నాట్కో పరిశ్రమ వద్ద ఐఎన్‌టిసి జెండా ఏగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ప్రగతి ద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కార్మిక చట్టాల కార్మికులకు అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యంపై ఉందన్నారు. కార్మికుల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఎన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ వేడుకల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ రాజగోపాల్ మండల వైస్ ఎంపిపి మంజుల తులసి రామ్‌నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జగం నరసింహులు ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి కొమ్ము కృష్ణ దేపల్లె కుమార్‌గౌడ్ మాజీ సర్పంచ్‌లు పాండురంగారెడ్డి జటావత్ రాజునాయక్ పి రఘు జింకల జంగయ్య రూప్‌సింగ్ తోట మహేందర్ గబ్రు చౌహాన్ శ్రీనునాయక్ చందర్ జటావత్ లక్ష్మణ్ నాయక్ కేశవులు జ్ఞానేశ్వర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ అదుపుతప్పి బోల్తా...డ్రైవర్ దుర్మరణం

**కొత్తూర్, మే 1, ప్రభాతవార్త :** కంకర లోడుతో వస్తున్న టిప్పర్ అదుపుతప్పి పక్కన ఉన్న వరి పొలంలో పడి డ్రైవర్ హన్మంత్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... శంషాబాద్ మండలం పెద్ద తుప్పర తాండ గ్రామా నికి చెందిన హన్మంత్ అదే గ్రామానికి చెందిన పాత్లవత్ రాంజీ టిప్పర్ డ్రైవర్‌గా గత పది సంవత్సరాలుగా ఉన్నాడు. బుధవారం సిద్ధాపూర్ గ్రామ పరిధిలోని అజీమ్ క్రషర్ వద్ద కంకర లోడ్ నింపుకుని వస్తుండగా క్రషర్ వద్ద అదుపు తప్పి పక్కన ఉన్న వరి పొలంలో పడిపోయింది. దీంతో డ్రైవర్ హన్మంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై జి.శ్రీనివాస్ తెలిపారు.

# ఎయిర్‌పోర్టులో కొనసాగుతున్న ఆపరేషన్ చిరుత

### 25 ట్రాప్ కెమెరాలు.. ఐదు బోన్లు ఏర్పాటు

### బోను దగ్గరికి వచ్చి వెళ్తున్న గుర్తించిన అధికారులు



**శంషాబాద్,మే 1, ప్రభాతవార్త:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆవరణలోని ఆటవీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా సంచరిస్తున్న చిరుతపులిని బంధించడానికి అధికారులు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. తన రెండు పులికూనలతో ఎయిర్‌పోర్టు పరిసరాల్లో సంచరిస్తున్న చిరుతను బంధించడానికి అటవీశాఖ అధికారులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పులి ఆనవాళ్లు గుర్తించి బంధించడం కోసం అటవీ శాఖ అధికారులు వివిధ ప్రాంతాలలో 25 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు మేకలను ఎరగావేసి ఐదు బోన్లు ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండలంలోని ఎయిర్ పోర్టుకు ఆనుకుని ఉన్నచిన్న గొల్లపల్లి, కొత్తగూడ, చిన్నగోల్కొండ, బహదూర్‌గూడ సయ్యద్‌గూడ పరిసరాల్లోని అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పులిని ట్రాప్ చేయడం కోసం ఏర్పాటు చేసిన బోనులో మేకలను ఉంచారు. చిరుతపులి ఆ బోనువద్దకు వచ్చితిరిగి వెళ్తున్నట్లు అధికారులు గుర్తించారు. మేకకోసం వెళ్తేబోన్‌లో చిక్కిపోతానని పులి గ్రహించినట్లు తెలుస్తుంది. నాలుగు రోజులుగా పుని బంధించడం కోసం అదికారులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మేకకోసం పులి బోను వద్దకు వచ్చినప్పటికిఈ మేకపై దాడి చేయకుండా తిరిగి వెళ్లినట్లు అదికారులు సీసి కెమెరాల ద్వారా గుర్తించారు. దానికి ఆహారం లభించకపోవడంతో తిరిగి వచ్చి ఏ క్షణానైనా మేకపై దాడి చేయవచ్చని శాఖ అధికారులు భావిస్తున్నారు.


బోను పరిశీలిస్తున్న పోలీసులు

# కొడంగల్‌లో పర్యటించిన ఎన్నికల పరిశీలకులు

### -ఈవీఎం స్ట్రాంగ్‌రూం,పోలింగ్ కేంద్రాల పరిశీలన సరిహద్దు పోలీస్ చెక్‌పోస్టుల తనిఖీలు

**కొడంగల్,మే 1ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్‌లో ఎన్నికల సాధారణ,ఎన్నికల వ్యయ పరిశీలకులు త్సెవాంగ్ గౌచో భూటియా ఐపీఎస్, వరుణ్ రంగస్వామి పర్యటించారు.మంగళవారం రాత్రి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్‌తో కలిసి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూంతో పాటు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అనంతరం ఈఆర్ఓ కార్యాలయంలో ఎన్నికల వ్యవ బృంధంతో వివిధ పార్టీలు,అభ్యర్దుల ఖర్చులకు సంభందించిన రిపోర్టులను పరిశీలించారు. అనంతరం తెలంగాణా-కర్నాటక రాష్ట్ర సరిహద్దులోని కస్తూర్‌పల్లి పోలీస్ చెక్‌పోస్టును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.అంతకుముందు పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు,సెక్టార్ అధికారులతో ఓటరు స్లిప్పుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతు ఓటర్లు అందరూ సి-విజిల్ ద్వారా ఏవైనా ఎన్నికల ఉల్లంఘనలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అలాగే ఎన్నికలకు సంభందిత సమాచారం కోసం సలహాలు, సూచనల కొరకు కంట్రోల్ రూం.08505-284080ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమావేశాలకు సంభందించి లౌడ్ స్పీకర్,వాహనాలు ఇతర ఎన్నికల ప్రచారానికి అభ్యర్దులు విధిగా సువిధ ద్వారా అనుమతి తీసుకొని నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్,ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఈఆర్ఓ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

# శామీర్‌పేటలో తప్పిన పెను ప్రమాదం


ఇంట్లోకి దూసుకువెళ్లిన కారు దృశ్యం

### కాంపౌండ్ వాల్‌లోకి దూసు కెళ్లిన కారు

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త** శామీర్‌పేట గ్రామంలో జడ్పీ హైస్కూల్ పక్కన ఓ కారు అతివేగంగ వస్తూ విద్యుత్ స్థంభాన్ని ఢీకొని ఓ ఇంట్లోకి దూసుకువెళ్లినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే కారు డ్రైవర్ మద్యం సేవించి అజాగ్రత్తగ అతివేగంగ నడపటంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఇంట్లోకి గేట్‌ను తోసేసి కారు దూసుకువెళ్లినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల, బాధితుల కథనం ప్రకారం మండల కేంద్రమైన శామీర్‌పేటలోని గులాం అజ్గర్ హుస్సెన్ ఖాన్ నివాసంలోకి టిఎస్09యుడి 3401నెంబరు గల కారు డ్రైవర్ మద్యం సేవించి అతివేగంగ నడుపుకుంటూ వచ్చి ఇంట్లోకి దూసుకవచ్చిందని దీంతో ఇంటి గేట్, వాటర్ ట్యాంక్ ధ్వంసం అయినట్లు, ఇంటి ముందుగల విద్యుత్ స్థంభం విరిగినట్లు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. శామీర్‌పేటలోని సుభాష్‌చంద్రబోసు విగ్రహం ముందు నుంచి డ్రైవర్ అతివేగంగ వస్తూ మజీద్ ముందు గల ఇంట్లోకి దూసుకవెళ్లిందన్నారు. ఆ సమయంలో ఎవరు ఇంటి ముందు లేకపోవటంతో ప్రాణాపాయాలు జరగలేదని, పెద్ద శబ్దం రావటంతో పరిసర ఇళ్ల నుంచి బయటకు పలువురు రావటం అంతా ఉలిక్కి పడి రోడ్డుపైకి పరుగులు తీశారన్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదాలు జరగకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంపై వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించటంతో పోలీసులు వెంటనే ఆ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యాచారం కేసులో వ్యక్తికి 20ఏళ్ల జైలు


కేసు వివరాలను వెల్లడిస్తున్న చేవెళ్ల ఏసీపీ బి.కిషన్

**చేవెళ్ల, మే 01 ప్రభాతవార్త :** బాలికను రేప్ చేసిన ఓ వ్యక్తికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.40వేలు జరిమానా ఎల్బీనగర్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి హరిష తీర్పు వెలువరించారని చేవెళ్ల ఏసీపీ బి.కిషన్ తెలిపారు. బుధవారం చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 2017 ఫిబ్రవరి 22వ తేదిన అప్పటి చేవెళ్ల సీఐ గురువయ్య రేప్, ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కిష్టపూర్ గ్రామానికి చెందిన రత్నయ్య అలియాస్ రత్నంకు బాలిక వీద్దరూ సెల్‌ఫోన్ ద్వారా పరిచయం కాగా ఆమెను మభ్యపెట్టి పలుమార్లు అత్యాచారం చేయడంతో ఆమె గర్బవతి అయ్యింది. పలుమార్లు ఆ బాలక తనను పెళ్లి చేసుకోవాలని కోరిన నిందితుడు అందుకు అంగీకరించకపోవడం తో బాలిక చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.పలుమార్లు ఆ బాలిక నిత్యం చేవెళ్ల బస్ స్టేషన్ వేదికగా చేసుకుని మాట్లాడుకునేవారు. అక్కడి నుంచి యాదగిరిగుట్ట తదితర ప్రాంతాల్లో సంచరించారు. అద్దెకు గదిని తీసుకుని కొన్నాళ్లు పాటుగా అక్కడక్కడ కూడా ఉండేవారు. కాగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిన ప్రతి సారి సమాధానం దాటవేసేవాడని,మైనర్ అమ్మాయి విసిగిపోయి చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి చేవెళ్ల సీఐ గురువయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేవిదంగా పకడ్బందీగా వివరాలను సేకరించారు. ఎల్బీనగర్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో ట్రయల్ నడిచింది. మే 30వ తేది తీర్పువెల్లు వరిచింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోమలత, కోర్టు కానిస్టేబుల్ సాక్షులను పకడ్బందీగా ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు సమర్పించడంతో జడ్జి ఈ తీర్పునిచ్చారు. నిందితుడికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.40వేల జరిమానా విదించడం జరిగిందన్నారు. కొత్త వ్యక్తుల ను నమ్మి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. చిన్నదే అని సరదాగా తీసుకోవద్దన్నారు. మహిళలు, యువతులు, మైనర్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమా ర్‌లున్నారు.

## అన్నారం శివారులో పులి సంచారం వదంతులు

**కొడంగల్,మే 1ప్రభాతవార్త** అటవీ ప్రాంతానికి అనుకొని ఉన్న పంట పొలాల్లో పులి సంచారం వదంతులు ఆందోళన కలిగిస్తున్నాయి.కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామ శివారులోని మాడమీదిపల్లి అంజనేయస్వామి అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా పులి సంచరిస్తుందనే వదంతులు కలకలం రేపుతున్నాయి. బుధవారం ఉదయం వేళల్లో పంట పొలాల్లో మేకను నోటితో పట్టుకొని పరుగులు తీస్తున్న పులిని గమనించిన గ్రామస్థులు భయాందోళనతో గ్రామ మాజీ సర్పంచ్ అనితపకీరప్పకు తెలిపారు.పులి సంచరిస్తుందన్న సమాచారాన్ని అటవీశాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్‌కు ఫోన్ ద్వారా తెలిపారు.దీంతో అటవీశాఖ జిల్లా అధికారి ఆదేశాల మేరకు కొడంగల్ ఫారెస్టు అధికారులు ఫరూక్‌అలీ,రాజు,రాములు సిబ్బందితో కలిసి అన్నారం శివారులోని పంట పొలాల్లో అనవాళ్ళను పరిశీలించారు.పులి సంచరిస్తున్న ప్రాంతంలో అనవాళ్ళను పరిశీలించి దట్టమైన పొదలు ఉండడంతో పులి సంచరించే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు తెలిపారు.దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వారం రోజుల పాటు ఎవరూ కూడా ఆ ప్రాంతంలోకి వెళ్ళరాదన్నారు.ఇటీవలే దౌల్తాబాద్ మండలం కురురుమళ్ళ ప్రాంతంలోని చల్లాపూర్‌లో పులి సంచారం గుర్తించినట్లు తెలిపారు.వేసవి కాలం కావ దంతో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులు తాగునీరు, మేత కోసం దట్టమైన అటవీ ప్రాంతాల్లో సంచరించే అవకాశం ఉంటుందని తెలిపారు.కాగా పులి సంచారం వదంతుల నేపథ్యంలో అన్నారం పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.


పులి అనవాళ్ళను పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు


మేడ్చల్ జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచటానికి అవగాహన కల్పించిన జిల్లా అధికారులు సంజీవరావు, కృష్ణారెడ్డి, పాల్గొన్న సిబ్బంది తదితరులు

## జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచటానికి ప్రజలకు అవగాహన స్వీప్ కార్యక్రమం

### జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచటానికి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారులు సంజీవరావు, కృష్ణారెడ్డిలు కోరారు. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కళాజాత కార్యక్రమాలతో పాటు అధికారులు, సిబ్బంది ప్రజలకు వివిధ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచటంలో ముందంజలో ఉండాలని ప్రజలకు అవగాహణ కోసం క్యాంపులు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు సూచిచారు. ఓటు వేయించి మంచి సమాజ నిర్మాణంలో ప్రజలు పాలుపంచుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండ నిజాయితీగా ఓటు వేయాలని, వారి కుటుంబ సభ్యులందరిచేత కూడ ఓటు వేయించాలని వారు సూచించారు. పాల్గొన్న వారిచే అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వినియోగం గురించి పిల్లలకి గుర్తు చేయాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రశ్నించే అధికారం ఉండదని ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ, డిసి, ఐసిడిఎస్ పిడి, డిఆర్‌డిఎ పిడి, డిపిఎం, డిఆర్‌డిఎ డిపిఎంస్, డిఆర్‌డిఓ స్టాఫ్, కళాజాత, తహసీల్దార్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిటోనేటర్ పేలి వ్యక్తి మృతి


అంకిరెడ్డిపల్లిలో డిటోనేటర్ పేలిన ప్రదేశం

**కీసరర,మే1,ప్రభాతవార్త:** డిటోనేటర్ పేలి ఒక వ్యక్తి మృతి చెంది సజీవదహనమైన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిదిలో జరిగింది.సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని సాల్వో ఎక్స్‌ప్లోసివ్ పరిశ్రమలో బీహర్ రాష్ట్రం అన్సానపూర్ గ్రామానికి చెందిన సోనుకుమార్ (23) గత ఏడాదిగా పనిచేస్తున్నాడు.పరిశ్రమలో ప్లాంటులో డిటోనేటర్ తయారీలో భాగంగా మిషన్ ఆపరేట్ చేస్తుండగా ఒక్కసారిగా పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది.ఒక్క సారిగా పెద్ద మంటలు రావడంతో సోనుకుమార్ అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు.కార్మికుని ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి.భారీ పేలుడుతో ప్లాంటు మొత్తం నెలమట్టమయింది.ప్రమాదం జరిగిన సమయంలో ప్లాంటులో ఒక్కడే ఉన్నాడని సిఐ తెలిపారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మైసిగండి మైసమ్మకు ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కడ్తాల్, మే 01 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయాన్ని బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి దీపాదాస్ మున్షి, ఏఐసిసి కార్యదర్శి విష్ణు, కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ ఛైర్మన్ బాలాజీసింగ్, టీపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కల్వకుర్తి కో ఆర్డినేటర్ ఇందిరా శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన నాయకులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సన్మానించి అమ్మవారికి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆమన్‌గల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాటనరసింహ, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బిక్యనాయక్, బిచ్చునాయక్, హన్మనాయక్, గుడురు భాస్కర్‌రెడ్డి, అనంతరెడ్డి, వెంకటేష్, విజయ్, జంగయ్య, జగన్, కేశవులు, చందోజీ, లక్పతి, జోహార్‌లాల్, అశోక్, ఇమ్రాన్ బాబా, శేఖర్‌గౌడ్, వినోద్, నాయకులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం సందర్శన

**బొంరాస్‌పేట్, మే 1, ప్రభాతవార్త:** మెట్లకుంట యాసంగి వరిపంట కొను గోలు కేంద్రాన్ని జాల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మరియు ఏడిఏ శంకర్ రాథోడ్ గురువారం సందర్శించారు. పలు వరి ధాన్యం కుప్పలను తేమశాతం పరిశీలించారు. 17శాతం లోపల తేమ ఉన్న వరిధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పకుండా రైతులు ధాన్యాన్ని తూర్పారా చేసిన తర్వాతనే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఇందులో ఏఈఓ భార్గవి పలువురు గ్రామ రైతులు ఉన్నారు.

## ఆటల పోటీలతో గ్రామాల్లో స్నేహ సంబంధాలు మెరుగు

### రితిక్‌రెడ్డి, పెంటయ్య



టాస్‌వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న రితిక్‌రెడ్డి, పెంటయ్య

**పూడూరు, మే 1, ప్రభాతవార్త :** ఆటల పోటీలవల్ల గ్రామాల్లో స్నేహ సంబంధాలు మెరుగు పడుతాయని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు రితిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటయ్య పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్‌లో గ్రామ మాజీ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అద్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని, ఓడినవారు నిరాశకు గురికాకూడదని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని తెలియజేశారు. ఆటల్లో చురుకుగా పాల్గొనేవారికి శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన జట్లకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.25వేలు నగదు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పదికి పది మార్కులు సాధించిన విద్యార్థికి నగదు పంపిణీ



వైష్ణవికి వైయస్ఆర్ ట్రస్టు ద్వారా పదివేల రూపాయల నగదు అందజేస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాత వార్త:** విద్యతోనే సమాజంలో గుర్తింపు హోదా లభిస్తుందని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామానికి చెందిన మచ్చ వైష్ణవి పదవ తరగతి పరీక్షల్లో పదికి పది మార్కులు సాధించడంతో ఎంపీపీ తన ట్రస్టు ద్వారా పది వేల రూపాయల నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పదికి పది పాయింట్లు సాధించిన వైష్ణవితో పాటు తండ్రి గణేశ్‌ను ఎంపీపీ అభినందించారు. మాజీ సర్పంచ్ వై. కావేరి, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, బిక్షపతి, రాజేశ్, మహేశ్, కార్తిక్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న ఎమ్మెల్యే శంకర్

**కేశంపేట, మే 1, ప్రభాత వార్త:** కేశంపేట మండలపరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల శివుడు కేశంపేట మండల కేంద్రంలో ఓ కార్పెంటర్ షాపులో కార్పెంటర్‌గా పనులు చేస్తూ జీవనం సాగిస్తూ తమ కుటుంబ సభ్యులకు అండగా నిలిచాడు. మార్చి 11న కేశంపేట మండల కేంద్రంలో పనులు ముగించుకుని స్వగ్రామమైన కొండారెడిపల్లికి రాత్రి సమయంలో బైకుపై బయలుదేరాడు. మార్గ మధ్యలో రోడ్డు ప్రమదానికి గురై శివుడు కోమాలోకి వెళ్లాడు. విషయం తెలుసుకున్న షాపు యజమాని రాజు మొదట అతనిని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించాడు. కానీ శివుడు కోలుకోలేదు. బిల్లులు ఎక్కువ కావడంతో ఆర్థిక స్తోమతలేని కుటుంబం శివుడిని డిశ్చార్జ్ చేసుకుని ఇంటికి తీసుకొచ్చారు. ఈ విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్‌కుమార్ దృష్టికి తీసుకుళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన బాధితుడిని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈవిషయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి వైద్య ఖర్చుల నిమిత్తం 10 లక్షల ఎల్ఓసిని శివుని కుటుంబ సభ్యులకు ఇప్పించారు.

## బిజెపిలో చేరిన సోమారం గ్రామ నేతలు

**మేడ్చల్, మే 1. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేశారు. బిజెపి సీనియర్ నాయకులు నందారెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్ష్యంలో బుధవారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నురుగని సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యుడు సీర్క వెంకటేష్, నాయకులు రాగం బాల్‌రాజ్, సగ్గు సుధాకర్, బందెల ముత్యాలు, ఎస్ లింగం, సీర్క లింగం, రాగం కుమార్, చంద్రం, సీర్క పెద్ద శ్రీనివాస్, ఎస్ నర్సింహ, సీర్క శంకరయ్య, సీర్క అర్జున్, ఎస్ నర్సింహ, గాలి శ్రీను బిజెపిలో చేరగా వారికి ఈటల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, బిజెపి నాయకులు పూడూర్ నర్సింహరెడ్డి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బిజెపిలో చేరిన సోమారం గ్రామ నాయకులు



ఆమనగల్లులో జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు



అన్నోజిగూడలో మున్సిపల్ కార్మికులకు మే డే సందర్భంగా అన్నదానం చేస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి



కార్మికులకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపిటిసి కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి

# ఘనంగా మేడే వేడుకలు

### తలకొండపల్లిలో..

**తలకొండపల్లి, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తలకొండపల్లిలో బుధవారం మే డేను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలకొండపల్లి మండలం సిఐటియు ఏరియా కరీంనగర్ పెంటయ్య మాట్లాడుతూ కనీస వేత్తం కార్మికులకు 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఇప్పుడున్న పాలకవర్గం రాజకీయ పార్టీల నాయకులు దీనిని అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జెండాను విష్కరించారు. వెల్జాల్, రాంపూర్, పడకల, తలకొండపల్లిలలో పెద్దఎత్తున ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమల సంఘం మండల కార్యదర్శి ఎం రమేష్ కానుగుల వెంకటయ్య జిల్లా రైతు సంఘం కెవిపిఎస్ జిల్లా నాయకులు సిఐటి జిల్లా నాయకులు నరసింహ పోచయ్య అమాలి సంఘం మండల కమిటీ సభ్యులు రవి గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు యాదయ్య మండల కమిటీ సభ్యులు సంఘం శ్రీను మహేష్ మల్లేష్ రవి యాదయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో..

**బొంరాస్‌పేట్, మే 1, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ 1886 మే1న అమెరికా దేశంలోని చికాగో నగరంలో హైమార్కెట్లో ఎనిమిది గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శనపై ఆనాటి పాలకవర్గాలు ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణ రహితంగా కాలుపులు జరిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ప్రపంచకార్మికు లారా ఏకం కండి మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య జిపి వర్కర్స్ సంఘం నాయకులు రాములు అంజి తదితరులు పాల్గొన్నారు.

### కీసరలో..

**కీసర, మే1, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివని ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. బుదవారం గోదుమకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే పంచాయతీ కార్మికుల వల్లనే సాధ్యమన్నారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులను సన్మానించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య, మాజీ ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక, కర్షక, జవాన్‌లే దేశానికి వెన్నుముక

**కీసర, మే1, ప్రభాతవార్త:** కార్మిక, కర్షక, జవాన్‌లే ఈ దేశానికి వెన్నుములాంటి వారని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపాలిటీ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులకు బోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్మికుల చెమట చుక్కలతోనే ఈ దేశం ముందుకు వెళ్తుందని, వారు స్వేదం చిందించి ఈ దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని, ఎందరో కార్మికులు తమ రక్తం చిందంచి ప్రాణాలను అర్పించి కార్మిక లోకానికి హక్కులను సాధించి పెట్టారన్నారు. కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ హరిబాబు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### పోచారంలో..

**ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాత వార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులను సత్కరించుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రీ ఆక్సిజన్ పార్కులో బుధవారం మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులను చైర్మన్ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ మున్సిపల్ అభివృద్ధిలో కార్మికుల పాత్ర మరు వలేనిదని అన్నారు. వారు లేనిదే మున్సిపల్ అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. కార్మికులకు శాలువా కప్పి సత్కరించి భోజనాలు వడ్డించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి.హరిప్రసాద్‌రావు, సుర్వీ రవీందర్‌గౌడ్, నాయకులు నల్లవెల్లి శేఖర్, సామల బుచ్చిరెడ్డి, బి. జగన్ మోహన్ రెడ్డి, బి. ఐలయ్య, ఎ.బాల్‌రెడ్డి, నర్రీ కాశయ్య, సీపీఎం నాయకులు చింతల యా దయ్య, సబిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, మే01, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో వివిధ వర్గాల కార్మికులు మే01 పురష్కరించుకుని మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా సంఘాల జండాలు ఎగురవేసి వందనం సమర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మిక సంఘం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోని 1104 యూనియన్ ఆధ్వర్యంలో, సూర్యలక్ష్మి కాటన్ మిల్లు కార్మికులు మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. మున్సిపాలిటీ కార్మికుల వేడుకలకు సీఐటీయూ జిల్లా నాయకులు పిప్పళ్ళ శివకుమార్, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ సెక్రటరీ లక్ష్మినారాయణగౌడ్‌లు హాజరైనారు. ఈసందర్భంగా విద్యుత్‌శాఖ కార్మికుల సంఘం చలివేంద్రం ప్రారంభించింది. కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ అధ్యక్షుడు సయ్యద్ సుజాతహుస్సేన్, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు రమేశ్, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీను, ఆమనగల్లు ఏఈ సీతారాములు, నరేందర్, భాను ప్రకాస్, మోజం, జంగయ్య, రామనాథం, ప్రభుదాస్, వశ్య, విజయ్, వెంకటేశ్, అశోక్, అమ్మ, దేవిలాల్, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేశ్, సాయి, రవి, కృష్ణ, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మిక సంఘం వేడుకల్లో హంసమ్మ, యాదమ్మ, మహేందర్, పుష్ప, నరసింహ్మా, అరుణ్ తదితరులు ఉన్నారు.



బొంరాస్‌పేటలో జెండాను ఆవిష్కరించిన సిఐటీయు నాయకులు



తలకొ ండపల్లిలో నిదానాలు చేస్తున్న నాయకులు



కొందుర్గులో జెండాను ఎగరవేస్తున్న కార్మిక నేతలు

### శామీర్‌పేటలో..

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో మేడే వేడుకలను కార్మికులు, వర్కర్స్ ఘనంగ జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మేడే వేడుకలను గ్రామపంచాయతీ వర్కర్స్ ఘనంగ జరుపుకున్నారు. మేడే సందర్భంగ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ యూనియన్ ప్రధాన కార్యదర్శి మొరుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. గ్రామపంచాయతీ వర్కర్స్, యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు పి.శివబాబు, పిఐడబ్ల్యు జాతీయ అధ్యక్షులు సంధ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు వెను, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీకాంత్, మండల నాయకులు స్వామి, నాగరాజు, వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు. శామీర్‌పేటలో మండల సిపిఐ నాయకులు డిజి నరేంద్రప్రసాద్ మేడే సందర్భంగ జెండాను ఆవిష్కరించారు. అలియాబాద్ గ్రామపంచాయతీ వద్ద మేడే సందర్భంగ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. బుధవారం



అలియాబాద్‌లో మేడే సందర్భంగ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ వర్కర్స్, నాయకులు తదితరులు

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామపంచాయతీ వద్ద సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్, పలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు. జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎం.కిష్టప్ప, సిపిఎం మండల నాయకులు వై.ఎల్లయ్య, నర్సింహ్మాచారి, పలువురు నాయకులు, గ్రామపంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు. మేడే కార్మికుల పండుగ అని, కార్మికుల హక్కులను సాధించుకున్న రోజుగా సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో గ్రామపంచాయతీ వర్కర్స్ మేడే వేడుకలను నిర్వహించారు. మేడే సందర్భంగ జెండాను ఆవిష్కరించారు. దీనిలో జగ్గంగూడ గ్రామ మాజీ సర్పంచ సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు టి.అనిల్‌రెడ్డి, జహంగీర్, పలువురు గ్రామపంచాయతీ వర్కర్స్, పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. కేశవరం గ్రామంలో మేడే సందర్భంగ ఆ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మేడే సందర్భంగ జెండాను మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్ ఆవిష్కరించారు. మేడే కార్మికుల పండుగ రోజు అని, పోరాడి హక్కులను సాధించుకుని మేడేను కార్మికలోకం పండుగను జరుపుకుంటుందని రాములుగౌడ్ పేర్కొన్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, కార్మికులు, మున్సిపాల్టీ వర్కర్స్ మేడే సందర్భంగ మేడే జెండాలను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగ జరుపుకున్నారు.

### తాండూరులో..

**తాండూరు, మే 1, ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరులో కార్మికులు, కార్మిక సంఘాల నేతలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మే డేను పురస్కరించుకొని ఎఐటి యుసి కార్మికసంఘం ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్ నేతృత్వంలో సంబురాలు చేసుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు, అదేవిదంగా మండల పరిధిలోని పెన్నా కర్మాగారం, సీసీఐ సిమెంట్ కర్మాగారం ముందు ఏఐటియూసీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులతో కలిసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్ ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడేను పురస్కరించుకొని ఎర్ర జెండా ఔనత్యాన్ని వివరించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన వీరుల రక్తంతో తడిసి ఎర్ర జెండా పుట్టిందని, ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరు వారి త్యాగాలను మననం చేసుకుంటూ.. హక్కుల కోసం పోరాడేందుకు సంకల్ప దినంగా మేడేను ఘనంగా జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. ఎఐటియుసీ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు. అంకితభావంతో, చిత్తశుద్ధితో కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట గ్రామపంచాయతీ వద్ద మేడే సందర్భంగ జరిగిన జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కార్మిక నాయకులు, గ్రామపంచాయతీ వర్కర్స్, తదితరులు

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, మే 1. ప్రభాతవార్త :** మే డే సందర్భంగా కార్మిక దినోత్సవాన్ని బుధవారం మేడ్చల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పారిశ్రామిక వాడలోని శీలా ఫోం కంపనీ వద్ద బిఆర్‌టియూ కార్మిన నాయకులు యూనియన్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియూ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు సిరాజుద్దీన్, శ్రీనాథ్, నవీన్, నరేష్, బీము నాయుడు, జ్యోతి, నర్సింహ చారీ, యాదగిరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ పట్టణంలో...

మే డే సందర్భంగా మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు యూనియన్ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు, సుధాకర్, రాజేష్, రాజ్ ప్రతాప్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు విందు భోజనం

**మేడ్చల్, మే 1. ప్రభాతవార్త :** మే డే సందర్భంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శిరీష కార్మికులకు కార్మికులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. కార్మిక దినోత్సవం సందర్భంగా గ్రామ శివారులోని సాకెత్ ప్రణానం వెంచర్‌లోని ప్రాంగణంలో బుధవారం గ్రామ శివారు ప్రాంతంలోని పని చేస్తున్న భవణ నిర్మాణ రంగంలో పని చేస్తున్న వెయ్యి మంది కార్మికులకు భోజనాలు అందించారు. కార్మికుల శ్రమ లేనిదే, వారి చమట చుక్క పడనిదే ఇండ్లు నిర్మాణం కావని, వారి శ్రమను గౌరవిస్తూ తన వంతు సహకారంగా ఈ విందును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు వల్లూరి వరప్రసాద రావు, నాయకులు చంద్రశేఖర్, భక్తవత్సలరావు, సురేఖ, శ్రీరామ్మూర్తి నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గంగూడలో మేడే సందర్భంగ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్న గ్రామపంచాయతీ వర్కర్స్, కార్మికులు, తదితరుల దృశ్యం

### కొందుర్గులో..

**కొందుర్గు, మే 1, (ప్రభాతవార్త) :** కొందుర్గు మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. కార్మిక నాయకులు బుద్దుల జంగయ్య ఆధ్వర్యంలో కొందుర్గు మండల కేంద్రం, రామచంద్రాపురం చౌరస్తాలో కార్మికది నోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొందుర్గు మండల అధ్యక్ష కార్యదర్శులు నర్సింహ్మా, సురేష్, అం గన్వాడీ యూనియన్ నాయకురాలు ప్రమీల, మణెమ్మ, రమాదేవి, పెయింటర్స్ యూనియన్ నాయకులు అనంతయ్య, రాజు, మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుచ్చన్న సాయన్న తదితరులు పాల్గొన్నారు.



ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు



శీలా ఫోం కంపనీ వద్ద బిఆర్‌టీయూ జెండాను ఎగురవేసిన యూనియన్ నాయకులు



గౌడవెల్లిలో ఏర్పాటు చేసిన విందు భోజనం చేస్తున్న కార్మికులు


**IN THE COURT OF THE HON'BLE IV ADDL.DISTRICT & SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT : AT: L.B.NAGAR**
**O.S.No. 121 of 2024**

**Between :**
Edupuganti Gopala Rao & others ...**Plaintiff**

**AND**

**1. The Tahsildar Balapur Mandal, Ranga Reddy District**
**2. All Concerned** ...**Defendants**

**To**
All concerned

**NOTICE**

Please take notice that the above named plaintiff have filed above suit for declaration to declare the plaintiff as Legal Heirs and successors to succeed her estate of Late Edupuganti Venkata Lakshmi who died on 17.10.2023, in respect of the suit schedule A to F properties i.e

**Schedule A Property**
All that the piece and parcel of the Plot No.4, in Sy.No.48, admeasuring 330 Sq.yards or 227.20 Sq.mtrs., at Kothapet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District (Erstwhile Hayathnagar Taluk and R.R.District) and bonded by : North : 25ft wide Road, South : Neighbours Plot, East : Neighbour Plot, West : 30 ft wide Road.

**Schedule B Property**
All that the part and parcel of plot No.32, admeasuring 267 Sq.yards or 223.23 Sq.Mtrs, in Sy.No.31 & 32 Parts, situated at Jillelaguda village, Balapur Mandal, R.R.District and bounded by : North : 30 ft wide Road, South : Plot No.43, East : Plot No.33 & 34 part, West: Plot No.31.

**Schedule C Property**
All that the part and parcel of farm land Unit No.42 comprising of land admeasuring 633.3 Sq.yards equivalent to 529.4 Sq.Mtrs., in Sy.No.39/1, situated at Gandiguda village, Shamshabad Mandal, Ranga Reddy District and bounded by : North : Unit No.43, South : unit No.41, East: 33ft Wide Road, West : Railway Track.

**Schedule D Property**
All that the part and parcel of Apartment No.706, on 7th Floor, in Block No.B, with plinth area of 1444 Sq.feet APARNA CYBER LIFE, situated Nallagandla village, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District and bounded by : North : Open to Sky, South : Open to Sky, East : Open to Sky, West : Corridor.

**Schedule E Property**
All that the total extent of 1335 Sq.yards, situated at Sy.No.50, for plot Nos.72, 73, 74 , 75 & 76, situated at Gachibowli village, Serilingampally mandal, Ranga Reddy District and bounded by : North : Open Space, South : Plot No.76-A, East : 30ft wide Road, West : Plot No.71.

**Schedule F Property**
All that the part and parcel of Open plot No.4, admeasuring 513 Sq.yards in Sy.No.131/2, situated at Nidamanoor village, Vijayawada Rural Mandal, Krishna District is bounded by : North: 60 ft wide Road, South : Plot No.5, East: 40 ft wide road, West : Plot No.3.

and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 04.06.2024 at 10.30 AM, either in person are through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

**// By Order of the court //**
**(J.V. RAMANA MURTHY)**
**Advocate**
# 1-5-652/A, Road No.7, New Maruthi Nagar, Kothapet Hyderabad-500035
**Mobile No.9642221152**


దీప్‌దాస్ మున్షికీ పార్టీ కండువా కప్పుతున్న గుర్రం కేశవులు

## దీప్‌దాస్ మున్షికి స్వాగతం

**ఆమనగల్లు, మే01, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఇంచార్జీ దీప్‌దాస్ మున్షికి పార్టీ శ్రేణుల నుండి ఘన స్వాగతం లభించింది. మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత గుర్రం కేశవులు, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఇతరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అచ్చంపేట బయలుదేరుతుండగా మార్గమధ్యలో ఉన్న కడ్తాల, మైసిగండి, ఆమనగల్లు పట్టణాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కలుసుకుని స్వాగతం పలికారు. అందులో భాగంగా కేశవులు ఆమెను కలుసుకుని పార్టీ కండువా కప్పి సన్మానించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటు అడగాలని సూచించారు. ప్రచారం ఎలా ఉందని ఆమె అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో అవలంభించవలసిన పలు సూచనలు ఆమె సూచించినట్లు కేశవులు తెలిపారు.

## దివంతగత వర్తకునికి నివాళి


మేడే సంధర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన ఆమనగల్లు కిరాణ వర్తక సంఘం ప్రతినిధులు

**ఆమనగల్లు, మే01, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వర్తక సంఘం (కిరాణం) ఆధ్వర్యంలో దుకాణాలు మూసి వేసి పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. గత కొంతకాలం క్రితం గుండె పోటుతో అకాల మరణం చెందిన మోహీజ్ మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసంధర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు కండె పాండురంగయ్య, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి శ్రీధర్, కోశాధికారి వీరబొమ్మ రాంమోహన్, కర్నాటి సురేష్, విడియాల లక్ష్మయ్య, కండె రాముడు, సామల వెంకటేష్, అర్థం కిషోర్, సామల క్రాంతికుమార్, జూలూరి సతీష్, పసుల జగన్మోహన్, రవి, సంతోష్, శేఖర్, సత్యనారాయణ, ఉదయ్, అరుకలి నిరంజన్, మనోహర్, బికుమాండ్ల సుధాకర్, బోడ శ్రీరాం, పున్న శ్రీను తదితరులు ఉన్నారు.

## లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ఆమనగల్లు, మే01, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 39వ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. 2024-25వ సంవత్సరానికిగాను అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా కడ్తాల మండల కేంద్రానికి చెందిన దోనాదుల మహేశ్, కోశాధికారిగా గుజ్జరి నర్సింహ్మలను ఎంపిక చేశారు. ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్‌రెడ్డి, మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్‌రెడ్డి, మాజీ గవర్నర్ రమేశ్‌బాబు, రాంరెడ్డి, దామోదర్‌రెడ్డిల సమక్షంలో 2024-25వ సంవత్సరం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. వీరితోపాటు ప్రథమ వైస్ ప్రెసిడెంట్ కే. గోవర్ధన్‌రెడ్డి, ద్వితీయ వైస్ ప్రెసిడెంట్ ఎం.రాంరెడ్డి, తృతీయ వైస్ ప్రెసిడెంట్ పి. వెంకట్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్‌ఓగా పాష, టేమర్‌గా బండేలా రామచంద్రారెడ్డి, టైల్ ట్విస్టర్‌గా డి. మోహన్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, సంపత్‌కుమార్, ఎం. చంద్రశేఖర్, కరుణాకర్‌రెడ్డి, ఎం. అంజయ్య సునంద, బిక్షపతి, కండె సత్యం, చంద్రకాంత్‌రెడ్డి, రవికుమార్, టి. సురేందర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పీఆర్‌ఓ పాష ఒక ప్రకటనలో తెలిపారు.

## పాస్‌పోర్ట్ ఆచూకీ తెలిస్తే అందించండి

**బొంరాస్‌పేట్, మే01, ప్రభాతవార్త:** తప్పిపోయిన తన పాస్‌పోర్ట్ ఆచూకీ తెలిస్తే దయచేసి తనకు అందించాలని మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన పాలేపల్లి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. గతంలో వెంకటయ్య బ్రతుకు దెరువుకోసం అరబ్బు దేశాలకు వెళ్లి వస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం కువైట్ దేశం వెళ్లడానికి వివిధ రంగాల వారికి హైదరాబాద్‌లోని ప్రైవేట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతుండగా మెట్లకంట నుంచి హైదరాబాద్‌కు అతడు ద్విచక్రవాహనంపై బయలు దేరి వెళ్లాడు. ఈ క్రమంలో ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న ఇతర ధ్రువీకరణ పత్రాలతోపాటు తన పాస్‌పోర్ట్ తప్పి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. మండల వాసులు స్థానికేతరులకు ఎవరికైనా తప్పిపోయిన తన పాస్‌పోర్ట్‌తో ఉన్న ప్లాస్టిక్ కవర్ ఆచూకీ లభిస్తే తన మొబైల్ నంబర్ 996375 8132కి సమాచారం అందించాలని కోరారు.

## విద్యార్థులకు వేసవిలో తైక్వాండో ఉచిత శిక్షణ

**దోమ, మే 1 ప్రభాతవార్త,** బాలబాలికలు తైక్వాండో (కరాటే) ను నేర్చుకునేందుకు ముందుకు రావాలని త్వైక్వాండో మాస్టర్ బోయినిరాములు తెలిపారు. బుదవారం నాడు దోమ మండల కేంద్రములో బాలికల పాఠశాల ఆవరణలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ వికారాబాద్‌జిల్లా యువజన క్రీడా అదికారి కే. హన్మంత్‌రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమము ఈ నెల మే 1 నుంచి 31 వ తేది వరకు దోమ మండల కేంద్రంలోని బాలికల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని 14 సంవత్సరాలోపు విద్యార్థులు ఉదయం 6 గంటలకు చేరుకోని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో క్రాంతి విద్యాలయము పాఠశాల కరస్పాండెంట్ యం.కేతకిలింగం, సీనియర్ పాత్రికేయులు నర్సిములు, సీనియర్ విద్యార్థులు, ఉదన్‌రావుపల్లి, అయినాపూర్, తిమాయపల్లి, రాకొండతాండ, విద్యార్థులు పాల్గోన్నారు.

### ఐపీఎల్‌ను వేడుక చేసుకును 5 అగ్రగామి సంప్రదాయాలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది క్రికెట్ టోర్నమెంట్ కంటే చాలా ఎక్కువ. ఇది ప్రతి సంవత్సరం దేశం భావోద్వేగాలను ఆకర్షించే ఒక సాంస్కృతిక వేడుక. దాని విజయోత్సవాలు పండుగ ఉత్సాహానికి పరిమ్యాచ్‌తో తోడ్పడుతుంది. భారతదేశం అంతటా క్రికెట్ సందడి చేస్తున్నందున వివిధ సంప్రదాయాలు ఉద్భవిస్తాయి. అభిమానులు ఈ క్రీడా వేడుక జరు పుకునేందుకు విభిన్న మార్గాలను అనుసరిస్తారు. ఐదు సంప్రదాయంగా పరిమ్యాచ్ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్‌పై దృష్టి సారిస్తూ భారతదేశం అంతటా ఎక్కువగా కనపించే టాప్5 ఐపిఎల్ వేడుక సంప్రదాయాలు ఇక్కడ కనిపిస్తాయి.

### ఫిట్‌జీ విద్యార్థులు అద్భుమైన ప్రతిభ

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామి నేషనన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇటీవల ప్రకటించింది. ఈ ఫలితాలతో ఫిట్‌జీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. తన నిజాయి అంకితభావం కార ణంగా ప్రతి సంవత్సరం నమ్మశక్యం కాని మైలు రాళ్లను సాధిస్తోన్న ఫిట్‌జీ ఆవారసత్వం కొనసాగించింది.

# పేటలో కారు ఖాళీ

**నవాబుపేట, మే 1, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల సమయంలో కారు పార్టీకి ఎదురుగాలి విస్తోంది. మండలంలో ప్రధాన నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ బిజెపిలకు వలస వెళ్తున్నారు. మాజీ సర్పంచ్‌లు సీనియర్ నాయకులే లక్ష్యంగా ఆయ పార్టీలు పావులు కదుపుతున్నారు. దీంతో బిఆర్ఎస్ బీటలు పడుతున్నాయి. ఎమ్మెల్యే ముఖ్య అనుచరులుగా ఉన్న నాయకులు ముకుమ్మడిగా కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మండలంలో చేరిష్మా ఉన్న నాయకులందరు పార్టీ మారడం ఎవనకాల అంతర్యామేమిటో సాధారణ కార్యకర్తలకు భోదపడటంలేదు. నిన్నమొన్నటిదాకా వ్యతిరేకంగా పని చేసిన వారు నేడు పార్టీలో చేరడాన్ని ఆయా పార్టీలల్లో శ్రమించిన వారు వీరిరాకను జీర్ణించుకోలేక పోతున్నారు. శత్రులులతో కలిసి పనిచేయడం ఇబ్బందిగానే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నమ్మకద్రోహం చేయడానికి అలవాటుపడిన వారు ఇప్పుడు ఉన్న పార్టీకి కూడా నమ్మకద్రోహం చేయడానికి కూడా వెనకాడరని ఇలాంటి వారితో భవిషత్తులో పార్టీకి నష్టమే జరుగుతుందని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ కూడ ఈ విధమైన తప్పు చేసిందని వారు గుర్తు చేస్తున్నారు. అధికార దాహంతో పార్టీలు మారుతున్న నాయకులు వారినే నమ్ముకున్న కార్యకర్తల ఉసురు తీస్తున్నారని ఈ విధానం ఎంత వరకు సముచితమని కొందరు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు అన్ని విధాల రాజాభోగాలు అనుభవించి నేడు పాలు తాగి రొమ్ముగుద్దడం చోద్యమని కొందరు అంటున్నారు. సాధారణ కార్యకర్తలు నిజాయితీగా పనిచేస్తారని రాజకీయ పార్టీలు వారినే విస్మరిస్తాయని అంటున్నారు. చేరే వారికి లేకపోయినా చేర్పించుకునే వారికీ పౌరుషం ఉండాలని అంటున్నారు. అన్ని కాలాలు అనుకూలమైనవిగా



మార్చుకుని పార్టీలు మారుతుంటే పార్టీకోసం అహర్నిశలు పనిచేసి అవకాశం కోసం ఎదురు చూస్తున్న వారి భవిష్యత్తు ఏమి కావాలని అంటున్నారు. ఈ విధానం అన్ని పార్టీలకు గొడ్డలిపెట్టని భావిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలన బట్టి మరి కొందరు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదని కొందు అనుమానం వ్యక్తం చేస్తున్నారరు.


సిఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు నేడు ఫీజు చెల్లింపునకు చివరి రోజు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఫెయిల్ అయిన వారు ఇంప్రూమెంట్ పరీక్షలు రాసే వారు మే 2న గురువారం ఫీజు చెల్లింపునకు చివరి రోజు గడువు అని జిల్లా ఇంటర్ విద్యా అధికారి పేర్కొన్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షల ఫీజు చెల్లించాలని, తేదీ పొడిగింపు అనేది ఉండదని ఆయన స్పష్టం చేశారు.

## పదవతరగతి పరీక్షల మార్కుల రీకౌంటింగ్ కోసం ఈ నెల 15వరకు దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త** పదవతరగతి పరీక్షల మార్కుల రీకౌంటింగ్ కోసం ఈ నెల 15వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రతి సబ్జెక్టుకు 500రూపాయలు ప్రభుత్వ ఖజానాలో చెల్లించాల్సి ఉంటుందని మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. రీ వెరిఫికేషన్ కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రీకౌంటింగ్ కోసం ధరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. అభ్యర్థులు మార్కుల రీ కౌంటింగ్ కోసం నేరుగా తెలంగాణ ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కార్యాలయంకు లేదా పోస్టు ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చున్నారు. అదే విధంగ రీ వెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు వెయ్యి రూపాయలు ఈ నెల 15లోపు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. మల్కాజ్‌గిరి మండల విద్యాశాఖ కార్యాలయంలోనూ ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**కీసర, మే1, ప్రభాతవార్త:** పేకాట ఆడుతూ పట్టుబడ్డ కొంత మంది వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన బుదవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం బోగారం గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వం నిషేదించబడిన పేకాట ఆడుతున్నరనే సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం రావడంతో సేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 మందిలో కుమ్మరి లక్ష్మయ్య, సుంకరి గణేష్, తిప్పోజి జంగాలు, బొక్క ప్రవీణ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డిలను పట్టుకున్నారు. మిగితా ముగ్గురు స్వామి, కవ్‌కుంట్ల నవీన్‌రెడ్డి, బార్ల శ్రీనివాస్‌రెడ్డిలు పరారయ్యారన్నారు. పట్టుబడ్డ వ్యక్తుల దగ్గరి నుండి నాలుగు సెట్ల పేక ముక్కలు, రెండు కార్లు, మూడు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు, 30 వేల నగదును స్వాదీన పరచుకోవడం జరిగిందన్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దాహార్తి తీరుస్తున్న బీఎంఎస్ఆర్ జ్ఞాపక చలివేంద్రం

### కుటుంబ సభ్యులను అభినందిస్తున్న ప్రజలు


ప్రజల దాహార్తి తీరుస్తున్న చలివేంద్రం

**కొందుర్గు, మే 1, (ప్రభాతవార్త) :** ఎంతో మంది ప్రజలు ప్రయాణీకులు దాహర్థిని దివంగత బోడంపాటి మధుసూదన్‌రెడ్డి స్మారక చలివేంద్రం తీరుస్తుందని పలువురు అన్నారు. మండల పరిధిలోని రాంచంద్రాపూర్ చౌరస్తాలో గత 10 సంవత్సరాలుగా స్వర్గీయ మధుసూదన్‌రెడ్డి భార్య విఠలమ్మ, కుమార్‌లు రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి అతని భావమర్థి రాజారామేశ్వర్‌రెడ్డిలు వేసవి కాలం ప్రారంభంలోనే చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణీకులతో పాటు వివిధ గ్రామాల ప్రజల దాహర్థిని తీరుసునతన్నారని పలు గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు. అన్నిదానాల కన్నా నీళ్ల దానం గొప్పదని అనే విధంగా మధుసూదన్‌రెడ్డి కుమారుడైన రవీందర్‌రెడ్డి ఎంతో చొరవ చూపి చలివేంద్రాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. మధుసూదన్‌రెడ్డి గ్రామ సర్పంచిగా, మండల ప్రాదేశిక సభ్యులుగా, గ్రామ అభివృద్ధికి ఎన్నో సేవాలందించారని, తెలంగాణ తొలిమలి దశ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులుగా పనిచేశారని గ్రామస్థులు చెప్పారు.

## పవర్‌గ్రిడ్ వద్ద కార్మిక దినోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని పవర్‌గ్రిడ్ డీజీఎం ఎంసీఎస్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద బుధవారం జరిగిన ప్రపంచ కార్మిక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు అందాల్సిన ప్రయోజనాలు, సదుపాయాలు కల్పించేందుకు సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా పవర్‌గ్రిడ్ కార్మికులు ఎర్రజెండాను ఎగుర వేసి నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల సాధనకు అందరూ కలిసి కృషి చేయాలని యూనియన్ నాయకులు కోరారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**మనూర్, మే 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొన సాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపిడిలో అలివేలుమంగ పరిశీలించారు. మండలంలోని అతిమ్యాల్, దుదిగొండ, ధన్వార్ తదితర గ్రామాల్లో ఉపాధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కూలీలు చేపడుతున్న పనుల ప్రదేశానికి ఎంపిడిఓ చేరుకుని వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ జగదీశ్వర తదిరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

**సిర్గాపూర్, మే 1, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో సీని యర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ సొందిన ఆనంద్ దంపతులను కార్యాలయ అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బుధవారం కార్యాయంలో ఏర్పాటు చేసిన అభినంద సభలో ఆనంద్ దంపతలును అధికారులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆనంద్ కార్యాయలంలో అందిం చిన సేవలను ఈ సంరద్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మల్సూర్, ఏఓ శశాంత్, ఏపిఓ బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.


నర్సరీలలో మొక్కల వివరాలను పరిశీలిస్తున్న డిఆర్‌డివో శ్రీనివాస్

## ప్రతికూలికి రూ.300 వచ్చేలా పనిచేయాలి : డీఆర్డివో

**బంట్వారం, మే01 (ప్రభాతవార్త):** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ 300 రూపాయలు కూలి వచ్చేలా వారికి అవగాహన కల్పించి ప నులు చేయిం చాలని డిఆర్‌డివో శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని సల్బత్తా పూర్ మద్వపూర్ గ్రామాలలో ఉన్న నర్సరీల ను సందర్శించి, ఉపాధి హామీ ప నుల ను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంట్వారం మండలం అత్యధిక కూలీలతో మంచి ఫర్మామెన్స్‌లో ఉందని అన్నారు. అయితే కూలీలందరికీ 300 రూపాయల కన్నా తగ్గకుండా కూలీ అందించేలా ప నులు చేసే వారిని ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు అవసరమైనటువంటి మొక్కల ను పెంచేలా చూడాలని ఆయన తెలియజేశారు మొక్కలు పెంచడం స్థానిక పంచాయతీ కార్యద ర్శులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అయితే తా ను సందర్శించిన నర్సరీలలో పూర్తిస్థాయిలో మొక్కలు లేవని, కాళీ ప్రదేశంలో మొక్కల ు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఎఫ్ఏలు, టిఏ లు కష్టపడి పని చేస్తే మండలం పేరు రాష్ట్రస్థాయిలో ఉంటుందని, మంచి గౌరవం ఉంటుందని చెప్పారు. ఈ నేప థ్యంలో ప్రతి ఒక్కరు పని చేయాలని తెలియజేశారు. అంతకు ముందు డిఆర్‌డివో శ్రీనివాస్ ను స్థానిక సిబ్బంది శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ఏపీవో సుధాకర్ ఎంపీవో విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గొర్రె పోట్టెళ్ల పందెం నిర్వాహకుల అరెస్ట్..?

### రెండు గొర్రెపొట్టేళ్లు, 2 ఆటోలు, 8 మంది అదుపులో..



పోలీసుల అదుపులో ఉన్న పందెపు గొర్రె పొట్టేళ్ల దృశ్యం

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని పోతాయిపల్లి సమీపంలో కొందరు గొర్రె పొట్టేళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి నిర్వాహకులను పట్టుకుని అరెస్ట్ చేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో గొర్రె పొట్టెళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందటంతో పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2గొర్రె పొట్టేళ్ళు, 2ఆటోలు, 8మందిని అదుపులోకి తీసుకోవటం జరిగినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనూ బెట్టింగ్‌లు లావాదేవీలు సుమారు రూ.27వేలు జరిగినట్లు గుర్తించటం జరిగిందన్నారు. దీంతో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరి పెంటారెడ్డి


కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**చేవెళ్ల, మే 01 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. బుదవారం చేవెళ్ల మండలం కందవాడ మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి పెంటారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పెంటారెడ్డికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సత్యనాయణరెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని శేరి పెంటారెడ్డి తెలిపారు.

## పోరాటాల ఫలితమే 8 గంటల పనిచట్టం

### -సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు పోతంశెట్టిపల్లి, అంసానిపల్లి, ఎనగండ్ల, సంగాయిపేట తదితర గ్రామాల్లో బుధవారం మే డే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ మాట్లాడుతూ ఎన్నో పోరాటల ఫలితంగా 8 గంటల పనిచట్టం, ఇతర కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులకు ద్రోహం చేసిందన్నారు. ఇది పెట్టుబడిదారులకు కొమ్ముకాయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల సత్తయ్య, హమాలీ కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

## పత్రాలు లేకుంటే ఫైన్ తప్పదు

### ఇప్పటి నుంచి ముమ్మరంగా తనిఖీలు
### కాలం చెల్లిన వాహనాలతో రోడ్లపైకి రావద్దు
### వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

**బషీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రోడ్డు రవాణా నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రోడ్డుపై ప్రయాణం చేస్తే పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే అట్టి వాహనాలను సీజ్ చేస్తామని బషీరాబాద్ ఎస్ఐ రమేష్ తెలిపారు. బషీరాబాద్ నుంచి తాండూర్ వెళ్లే మార్గంలో నవల్గాగేటు వద్ద బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్బంగా ఎస్ఐ వాహన చోదకులకు పలు సూచనలు చేశారు. ఇక నుంచి రోడ్డుపై ప్రయాణం చేయాలంటే తలకు రక్షణగా హెల్మెట్ ధరించాలన్నారు. దానితోపాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పని సరిగా వాహనదారుల వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు



**కేశంపేట, మే 1, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడలో 150మంది బిజెపిలో చేరినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు పసుల నరసింహయాదవ్ తెలిపారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. బుధవారం పాపిరెడ్డి గూడలో 150 మంది కా ంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన వారికి పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్గాల బిక్షపతి మాజీ వార్డు సభ్యులు కవిత లలిత మాజీ వార్డు సభ్యులు లక్ష్మయ్య ఈశ్వర్ శ్రీను రాజు జంగయ్య వెంకటేష్ ప్రభాకర్ గణేష్ సురమోని అనిల్ ఈశ్వర్ రాఘవేందర్ భరత్‌కుమార్ వడ్డే జంగయ్య మోహన్ మధు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య ప్రదర్శనకు రూ.15,116 ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, మే 1, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం చంద్రదాన గ్రామంలో సీతారామాంజనేయ నాట్యకళామండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య ప్రదర్శనకు 15,116 వేల రూపాయలను శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసురెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకుడు మోహన్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి బాల్‌రెడ్డి దేవేందర్‌రెడ్డి జలందర్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాములు శ్రీనివాస్ చిత్తరంజన్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు విష్ణు ఎంపిటిసి పబ్బతి వెంకటయ్య యెన్నం రాజేందర్ రెడ్డి నూకం ఖేఖర్ రామ్‌రెడ్డి రాఘవేందర్ ముదిరాజ్ రఘుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం


అంబలీతో కూలీలు

**మాడ్గుల, మే01, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని నర్సంపల్లి గ్రామ పంచాయితీలోని ఉపాది హామి కూలీలకు అంబలీ కేంద్రాలను బుధవారం ప్రారంబిచారు. గ్రామనికి చెందిన రాంరెడ్డి వేసవి ఎండలు అధికంగా ఉండడంతో కూలీలకు అంబలీ, మజ్జీగ కూలీల వద్దకే వేళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఫిల్డ్‌అసిస్టెంట్ పోల్లే జగన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి, చౌటకుంటతాండ, చెట్లగుట్టతాండ, జాలువంపు తాండ గ్రామాల కూలీలు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మేడ్చల్, మే 1. ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌లో నివాసముంటున్న యాదయ్య (47) ఏప్రిల్ 29న పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని శ్వేత పిల్లల ఆస్పత్రి వద్ద 44వ జాతీయ రహదారిపై నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం డీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అతనిని నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మాసకళ్యాణం

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవా లయంలో బుధవారం ఘనంగా మాస కళ్యాణం నిర్వహించారు. శ్రవణా నక్షత్ర యుక్త మాస కళ్యాణంలో భాగంగా మహిళలు ప్రతి నెల కళ్యాణోత్సవం శ్రీవెంకటేశ్వర దేవాలయంలో జరుపుతారు. ప్రతి సంవత్సరం నిర్వ హించిన మాదిరిగానే ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వేసవి ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభం

**రామాయంపేట, మే 1, ప్రభాతవార్త :** రామాయంపేటలో వేసవి ఫుట్ బాల్ శిక్షణ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఫుట్బాల్ వేసవి శిక్షణ శిబి రాన్ని రామాయంపేట పట్టణంలో కొనసాగించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థు లకు అండర్ 12 అండర్ 14 అండర్ 17 వారికి శిక్షణ శిబిరం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం రామా యంపేట కాలేజీ మైదానంలో శిక్షకుడు స్వామి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం జరిగింది.